MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 24 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 23**

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా

2లో

# కూకట్ పల్లి సహస్ర హత్య కేసులో కీలక మలుపు

- క్రికెట్ బ్యాట్ కోసం వెళ్లి సహస్రను వెంకట్ హత్య చేశాడు
- సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి

2లో




# విద్యార్థులపై 'విష ప్రయోగం'..!!



- జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో దారుణం
- విద్యార్థులు తాగే నీటిలో మోనో కలిపిన ఉపాధ్యాయుడు
- 11 మంది విద్యార్థులకు అస్వస్థత
- పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ కారే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు సూర్య ప్రకాష్ వంట మనిషి రాజేశ్వరుని తక్షణమే సస్పెండ్ చేసిన కలెక్టర్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి బ్యూరో**

విభేదాలతో పిల్లల మీద ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం కలుషిత మంచినీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే శనివారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఘటనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న అనేక విషయాలను వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచి నీటిలో మోనో పురుగుల మందు కలపడంతో విద్యార్థులు

2లో

# కూకట్ పల్లి సహస్ర హత్య కేసులో కీలక మలుపు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల క్రితం జరిగిన బాలిక సహస్ర హత్య (సహస్ర మర్డర్) కేసును పోలీసులు చేదించారు. ఈ కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడించారు. క్రికెట్ బ్యాట్ (క్రికెట్ బ్యాట్) ను దొంగిలించేందుకు వెళ్లి వస్తుండగా.. బాలిక చూసి అరవడంతో హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో క్రైమ్ సీన్స్ చూసే బాలికను హత్య చేసినట్లు తేల్చారు. సహస్ర హత్య కేసులో బాలుడు సైకోలా ప్రవర్తించినట్లు అతను రాసుకున్న నోట్స్.. ప్రవర్తించిన తీరును బట్టి అర్థం అవుతుందని, పోలీసుల విచారణలో పక్కా ప్రొఫెషనల్ క్రిమినల్ గా వ్యవహరించిన బాలుడు.. హత్య చేసి ఆధారాలు మాయం చేయడం నేర్చుకున్నట్లు స్పష్టం అవుతుంది. జైలులో ఉంటూనే నేరాలు, ఘోరాలు శ్రీకాంత్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన పోలీసులు సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించి సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి వెల్లడించారు. ఈనెల 18న ఉదయం సహస్ర హత్య జరిగిందని, ఈ కేసులో 3 రోజుల వరకు పెద్దగా క్లూస్ ఏమీ దొరకలేదని, ఎలాంటి కనిపించలేదన్నారు. పురోగతి ఈ కేసులో కొంతమందిని అనుమానితులుగా గుర్తించి ఆ దిశగా విచారణ చేపట్టగా హత్య జరిగిన రోజు, ఆ ఇంటి గోడ సమీపంలో ఓ బాలుడు తచ్చాడినట్లు పక్క ఇంట్లో ఉండే బాలుడు ఇచ్చిన సమాచారంతో ఈ కేసును లోతుగా దర్యాప్తు చేపట్టమన్నారు. సహస్రను పక్క ఇంటిలో ఉన్న 14 ఏళ్ల బాలుడు మర్డర్ చేసినట్లు తేలిందన్నారు. సహస్ర ఇంట్లో ఉన్న క్రికెట్ బ్యాట్తో మృతురాలుతమ్ముడు, హత్యకు పాల్పడ్డ బాలుడు క్రికెట్ ఆడుకునే వారని, తనకు ఇవ్వమంటే ఇవ్వలేదని, స్ట్రోక్ బాగున్న ఆ బ్యాట్ ను ఎలాగైనా దొంగలించాలని అనుకున్నాడని తెలిపారు. ఇందుకోసం పక్కాగా ప్లాన్ చేసుకున్నాడని, ఎలా దొంగతనం చేయాలి, ఎవరైనా చూస్తే అక్కడి నుంచి ఎలా తప్పించుకోవాలి, క్లూస్ దొరక కుండా ఏం చేయాలి అనేది నెల రోజుల క్రితమే స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నట్లు తమ విచారణలో తేలిందని సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. అనుకున్న విధంగా ఈనెల 18న ఉదయం పక్కింటిలోని ఇంట్లోకి చొరబడి బ్యాట్ దొంగతనం చేసి తీసుకుని వస్తుండగా బాలిక సహస్ర చూడడంతో తన వెంట తీసుకువెళ్లిన కత్తితో బాలికను ఇష్టం వచ్చిన విధంగా పొడిచి చంపాడు. అనంతరం అక్కడే మర్డర్ చేసిన కత్తిని కడిగేసి, టెర్రస్ గోడ దూకి తన ఇంటిలోకి వెళ్లి రక్తపు మరకలు అంటిన బట్టలను వాషింగ్ మెషిన్ లో వేశాడని, అనంతరం ఏమీ తెలియనట్లు మళ్లీ అదే ప్రాంతంలో తిరగాడని సీపీ తెలిపారు. ఓ బాలుడి ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు చేపట్టగా దర్యాప్తును పక్కదారి పట్టించేలా లేని విషయాలు చెప్పాడన్నారు. పక్కా ఆధారాలతో ఈ కేసును ఛేదించామని అన్నారు. మర్డర్ కు పాల్పడిన చోట క్లూస్ దొరికాయని, స్క్రిప్ట్ ప్రకారమే ఇదంతా చేశాడని, నెల రోజుల్లాన్నేసుకున్నాడన్నారు. కొత్త తరహా సైబర్ మోసం, 'పెళ్లికి రండి' అంటూ మొబైల్కు లింక్ ఓటీటీలు, మిస్టరీ సినిమాలు చూసే ఇదంతా చేశాడని అన్నారు. ఈ విషయం బాలుడి తల్లిదండ్రులకు కూడా తెలియదని, మర్డర్ జరిగిన తర్వాత కాస్త భయం భయంగా ఉన్న బాలుడిని అతని తల్లి నువ్వేమైనా చేశావా అని అడిగితే రెండవ రోజు నువ్వే పట్టించేలా ఉన్నావని అన్నాడని ఆమె విచారణలో తెలిపిందన్నారు. మేము డబ్బులు ఇవ్వకుండానే ఓ ఫోన్ కొనుకున్నాడని, అదెలా వచ్చింది అంటే సమాధానం చెప్పలేదని తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు సీపీ తెలిపారు. అనంతరం బాలుడిని ప్రశ్నించడంతో నిజం అంగీకరించినట్టు తెలిపారు. బ్యాట్ కొనీయమని అడగాలంటే ఫ్యామిలీ మొత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అందుకే దొంగతనం చేసేందుకు సిద్ధమైనట్లు బాలుడు విచారణలో వెల్లడించినట్లు సీపీ వెల్లడించారు. సహస్ర హత్య కేసులో నిందితుడైన బాలుడిని జువైనల్ హోంకు తరలించారు పోలీసులు. అంతకుముందు అతడిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరిచారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

(మొదటి పేజీ తరువాయి)ది

గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలన్నారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. . కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై 'విష ప్రయోగం'..!!

(మొదటి పేజీ తరువాయి)

ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురయ్యామని తెలిపారు. ఉపాధ్యాయులు తమను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు కొడుతున్నారని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య తరచూ జరుగుతున్న గొడవలే దీనికి కారణమని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల సైన్స్ టీచర్ రాజేందర్ మంచినీటి ట్యాంకులో మోనో పురుగుల మందు కలిపి అనుమానం రాకుండా చేసేందుకు అనంతరం దాన్ని విద్యార్థుల దుప్పట్లపై చల్లాడని తెలిపారు. చూసిన విద్యార్థులను బెదిరించి ఈ విషయం బయటికి చెప్తే కొడతానని హెచ్చరించాడని తెలిపారు. రాజేందర్ ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు పొందుతున్నాడని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయులను, వంట మనిషిని సస్పెండ్ చేయడంతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు సత్యనారాయణ రావు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అణగారిన పేద కుటుంబాల విద్యార్థులను తల్లితండ్రులు చదివించుకోవాలన్న ఉద్దేశ్యంతో వసతి గృహాల్లో ఉంచుతున్నారని, పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మొగుల్లపల్లి మండలంలోని కొరికిశాల కెజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎస్వో కు పడక విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి హాస్టల్ ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేసి విద్యార్థులతో ముఖాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.

# అమావాస్య అన్నదానంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 23 :** అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. శనివారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్, గునపాటి ఆనంద్, జీవీ, వీరభద్రం,అచ్యుతం, ప్రకాశరావు, సుదర్శన్,సురేష్,సుదాకర్,నగేష్, అనంతం, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, రమేష్ , జయప్రకాష్, లక్ష్మణ్,కేవి పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డికి చౌటుప్పల సిపిఎం పార్టీ ఘన నివాళులు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: ఎండి పాషా**



**చౌటుప్పల్, ఆగస్టు 23, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నల్లగొండ మాజీ ఎంపీ, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కి చౌటుప్పల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళు లర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం పార్టీ సభ్యులు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి 1942లో పుట్టి కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేసి పోరాడి సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. రెండుసార్లు ఎంపీగా ఎన్నికై జిల్లాలోని అనేక ప్రజా సమస్యల సాధనకై పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సిపిఎం పార్టీ నుండి సీతారాం ఏచూరి, సిపిఐ పార్టీ నుండి సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ నాయకత్వ స్థానంలో నిలిచి తెలుగువారి గౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. కమ్యూనిస్టులుగా పుట్టి, కమ్యూనిస్టులుగా మరణించడం అంటే మహాత్ములుగా మరణించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, నాయకులు దోనూరు నర్సిరెడ్డి, బండారు నరసింహ, బత్తుల దాసు, బాతరాజు దశరథ, పర్ని ధర్మారెడ్డి, భావండ్లపల్లి స్వామి, గుణముని ఐలయ్య, చికూరు ఈదయ, సిలివేరు జంగయ్య, చింతకింది పాండు, మోగుదాల రాములు, బోయ యాదయ్య పాల్గొన్నారు.


# సుధాకర్ రెడ్డికి చౌటుప్పల సిపిఎం పార్టీ ఘన నివాళులు

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: ఎండి పాషా**



**చౌటుప్పల్, ఆగస్టు 23, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నల్లగొండ మాజీ ఎంపీ, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కి చౌటుప్పల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళు లర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం పార్టీ సభ్యులు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి 1942లో పుట్టి కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేసి పోరాడి సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. రెండుసార్లు ఎంపీగా ఎన్నికై జిల్లాలోని అనేక ప్రజా సమస్యల సాధనకై పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సిపిఎం పార్టీ నుండి సీతారాం ఏచూరి, సిపిఐ పార్టీ నుండి సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ నాయకత్వ స్థానంలో నిలిచి తెలుగువారి గౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. కమ్యూనిస్టులుగా పుట్టి, కమ్యూనిస్టులుగా మరణించడం అంటే మహాత్ములుగా మరణించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, నాయకులు దోనూరు నర్సిరెడ్డి, బండారు నరసింహ, బత్తుల దాసు, బాతరాజు దశరథ, పర్ని ధర్మారెడ్డి, భావండ్లపల్లి స్వామి, గుణముని ఐలయ్య, చికూరు ఈదయ, సిలివేరు జంగయ్య, చింతకింది పాండు, మోగుదాల రాములు, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి .... మనసస్మరామి



**పరిగి (క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి అనగానే హిందువుల యొక్క తొలి పూజ చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు సందడిగా జరుపుకునే గొప్ప పండుగ ఏకదంతుడు బహురూపాల్లో కొలువుతీరి ఉన్నాడు. ఈ నేపథ్యంలో కళాకారులు మట్టితో విభిన్న రూపాల్లో వినాయక విగ్రహాలను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే కొన్నిచోట్ల వినాయక ప్రతిమలు సిద్ధమయ్యాయి పర్యావరణం దృష్ట్యా చాలామంది మట్టి ప్రతిమలకే ప్రాధాన్యమిస్తున్నారు. మట్టి గణపతి విశిష్టత గురించి పరిగి నియోజకవర్గ మండలానికి చెందిన పురోహితులు జోషి శేషాద్రి రావు, జోషి గణేష్ వివరిస్తూ ఇలా చెప్తున్నారు.

### మట్టి గణపతి విశిష్టత

విశ్వంలో కలిగి ఉన్నది ప్రకృతి స్వరూపమైన మట్టి ఒక్కటే దాని నుంచి సకల జీవులు సృష్టించబడతాయి

దాని నుంచి లభించే పోషక పదార్థాల ద్వారానే సర్వ జీవులు పోషించబడతాయి. చివరకు సర్వజీవులు మట్టిలోనే లయమవుతాయి. ఇదే సృష్టి రహస్యం ఇదే పరబ్రహ్మ తత్వం ఈ సత్యాన్ని చాటడానికి నాడు పరమశివుడు పరబ్రహ్మ స్థూలమైన భూమి నుండి మట్టిని తీసి దానితో విగ్రహాన్ని చేసి ప్రాణం పోశాడు. (లింగ పురాణం గణేశ ఖండం ప్రకారం శివుడే మట్టితో గణపతిని తయారు చేశాడు) పరబ్రహ్మ స్వరూపం కనుక మట్టితో వినాయకుడిని చేసి పరబ్రహ్మ స్వరూపంగా పూజించడం ఆనాటి నుంచి ఆచారంగా వస్తున్నది. అంతేకాదు మట్టి ఎక్కడైనా ఎవరికైనా లభిస్తుంది దానికి ధనిక అనే తారతమ్యం లేదు. అని తెలిపారు.

**పురోహితులు శేషాద్రి రావు జోషి మాట్లాడుతూ.**



సర్వసమానత్వమునకు ఏకైక తార్కణం భూమి, మట్టి , అని అన్నారు. బంగారంతో విగ్రహం కొందరే చేయించుకోగలరు. విఘ్నేశ్వరుడు అందరివాడు అందుకే అందరివాడైన గణపతి విగ్రహాన్ని మట్టితో చేసి పూజించే ఆచారాన్ని పరమశివుడే ప్రారంభించాడు. నేడు సమస్త మానవాళి ఆచరిస్తుంది. సర్వజీవ సమానత్వానికి ప్రత్యేక మట్టి వినాయకుడు అందుకే మట్టి విగ్రహాన్ని ప్రాధాన్యం పూజ అని తెలిపారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల శంకర్ వాల్మీకి

**-మహాదేవ్ పూర్ మండల అధ్యక్షులుగా మారోమరు రాం శెట్టి**



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** గ్రామ అభివృద్ధిలో భాగంగా మండల వర్గ ఎన్నికపై బీజేపీ తీసుకున్న నిర్ణయంతో మండలంలోని కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. సమర్థవంతమైన నాయకులను మండల కార్యవర్గంలో భాగస్వాములను చేస్తూ బీజేపీ తీసుకున్న నిర్ణయానికి సర్వత్ర ప్రశంసలు వెలుబడుతున్నాయి. మండలంలోని యువత ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా మహాదేవపూర్ మండల అధ్యక్షుల పదవిని రాం శెట్టి మనోజ్ కు అప్పగించడం జరిగింది. ఇదే క్రమంలో మండలంలో మరో కీలక బాధ్యత అయినా ప్రధాన కార్యదర్శి పదవిని గుజ్జుల శంకర్ కు అప్పగించడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బిజెపి వర్గాలు పావులు కదుపుతున్నట్టు తెలుస్తుంది. సామాన్య కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టిన గుజ్జుల శంకర్ ప్రస్తుతం మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. మండలంలోని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయడంలో గుజ్జుల శంకర్ పాత్ర కీలకమైనదని చెప్పుకోవచ్చు.

# గ్రామాల్లో.. పొలాల అమావాస్య సందడి

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మండలంలోని అన్ని గ్రామాలలో పొలాల అమావాస్య పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే నిద్రలేచి, శుచియై పోలాల అమావాస్య పూజను ప్రారంభించి పూజ పూర్తయ్యే వరకు ఉపవాసం ఉంటారు. మొదట పూజా మందిరాన్ని శుభ్రం చేసి నిత్య పూజను యథావిధిగా పూజా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అనంతరం పూజ గదిలో కంద మొక్కను ఉంచి ఆ మొక్కకు 9 పసుపు కొమ్ములు కడతారు, ముందుగా వినాయకుడిని పూజించి, ఆ తర్వాత కంద మొక్కలోకి మంగళ గౌరీ దేవిని గానీ, సంతాన లక్ష్మీదేవిని గానీ ఆవాహనం చేసి, షోడశోపచారాలతో పూజలు చేస్తారు. 5 రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఇంట్లోని మహిళలు పూజ పూర్తయిన తర్వాత ముత్తైదువులకు వాయనం ఇస్తారు.





## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన నాప రాములమ్మ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లెల్ల ఎస్సీ సెల్ మహేందర్, మాజీ వార్డ్ నెంబర్ పాండురంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాపమల్లయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఆంజనేయులు, శ్రీశైలం, శ్రీహరి, రమేష్, జంగయ్య, తోటపల్లి నరసింహ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన ఇరువురు మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ శనివారం అందించారు. మక్తమాధారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం నీగ్యారి రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి రామయ్య మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదీన చల్లపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మారమోని శివ తీవ్ర గాయాలతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ట్రస్ట్ ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, యాట నర్సింహ, ఉప సర్పంచ్ గణేష్, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నరసింహ, సత్యనారాయణ, అశోక్, హెచ్ ఆర్ మహేష్, యాదయ్య, మహేష్, బొద్దు కృష్ణయ్య, జంగయ్య, బాలరాజ్, జంగయ్య, గోపాల్, చందు, నాయకులు పాల్గొన్నారు.



# సురవరం మరణం వామపక్ష ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 23(క్రైమ్ మిర్రర్):** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం సిపిఐ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య అన్నారు. శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తాలో సురవరం చిత్రపటానికి స్థానిక మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి చిన్నప్పటినుండే వామపక్ష భావాలకు ఆకర్షితులై ఏఐఎస్ఎఫ్ లో చేరి అంచెలు గా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భంలో 21 సంవత్సరాలకు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు తగ్గించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి దానిని సాధించారు అదేవిధంగా నల్లగొండ జిల్లా పార్లమెంటు సభ్యులుగా ఉండి అనేక స్టాండింగ్ కమిటీ ల కు చైర్మన్ గా ఉండి అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం మరియు గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం చట్టం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించారని అదే విధంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీని విజయవంతంగా నడిపించడంలో ప్రముఖ పాత్ర పోషించారు.నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో గిరిజనులను సమీకరించి ఢిల్లీ వీధిలో ధర్నా నిర్వహించి అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతనికి రాకుండా చేశారు. సురవరం భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆయన ఆదర్శాలను ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి వారు కలలుగన్న సమాజం కొరకు పనిచేస్తామని తెలుపుతూ



వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రుద్ర రాములు, కాంగ్రెస్ నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి , ఏపూరి సతీష్,అక్బర్ అలీ, మందుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, కుక్కల నరసింహ, టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ భిక్షం,సిపిఐ నాయకులు ముత్యాల అంజయ్య, పందుల యాదగిరి, పందుల వెంకటయ్య, సింగపంగ మల్లయ్య, మోగదాల సత్తయ్య, ఎర్రోళ్ల లింగయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె గోపాల్ రెడ్డి, సుక్క చంద్రయ్య, పాక జంగయ్య, చిలువేరు పెంటయ్య, చింతకింది ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 23, (క్రైమ్ మిర్రర్):** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్గొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల సిపిఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై సురవరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ, దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి సురవరం విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తర్వాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సిపిఐ పార్టీ ప్రజా పోరాటాలను విస్తృతం చేసారని అన్నారు. 2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా 1998- 2004 సంవత్సరాలలో 2 పర్యాయాలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొందించడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త అన్నారు. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ అన్నారు. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్‌గా కీర్తి గడించారని కొనియాడారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీగా ఉన్న సమయంలో డిండి,



నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు. ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని, అలాంటి నాయకుడు నేడు మనమధ్య లేకపోవడం సిపిఐ పార్టీకి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని, వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు. సురవరం పార్థివ దేహాన్ని హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ముగ్దుం భవన్ కు ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు ప్రముఖుల, ప్రజల, పార్టీ కార్యకర్తల సందర్శనార్థం ఉంచుతారన్నారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో ర్యాలీగా బయలుదేరి గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనార్థం అప్పచెప్పుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల బిక్షపతి, రహమాన్, బేధారకోట యాదయ్య, గంగనబోయిన నర్సింహా, ఉబ్బు దర్శన్, మేడి మహేష్, కే ఈశ్వర్, స్వామి, ఆరుట్ల బాబు, బి యాదయ్య, తిరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## అనాథ బాలలకు మరియు వృద్ధులకు నాణ్యమైన విద్యతో పాటు వసతిని అందిస్తాం

- శ్రీ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ అరుణ్ కుమార్ స్వామి అన్నారు

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో మొదట ప్రారంభ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని చేయూత అనాథాశ్రమంలో వృద్ధులకు మరియు చిన్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం కొత్తకోట పట్టణంలో కోట్ల ఆంజనేయ స్వామి ఆలయంలో భజన బృందం సభ్యులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ అనాథ బాలలకు మరియు వృద్ధులకు నాణ్యమైన విద్యతో పాటు వసతిని కూడా అందించి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే మహోన్నత సంకల్పంతో శ్రీ విశ్వకర్మ గాయత్రి ఆశ్రమ ట్రస్ట్ ను ఏర్పాటు చేశామని వ్యవస్థాపకులు శ్రీ అరుణ్ కుమార్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నిధుల నుండి ఎంపీపీఎస్ మునుగోడు కు రెండు గదులు కేటాయింపు

- పాఠశాల బృందాన్ని అభినందించిన ఎమ్మెల్సీ
- ఎమ్మెల్సీ నీ సన్మానించిన పాఠశాల బృందం




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** అత్యధికంగా విద్యార్థులు చేరిన ప్రభుత్వ పాఠశాలలకే పూర్తి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు...జిల్లా పర్యటనలో బాగంగా మునుగోడు ఎంపీపిఎస్ ను ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పాఠశాలను సందర్శించారు..ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,ఉపాధ్యాయుల శ్రేయస్సుకు నిరంతరం ప్రయత్నం చేస్తామన్నారు.. విద్యారుల సంఖ్య పెంచిన ఉపాధ్యాయులకు,పాఠశాల బృందానీ అబినదించారు..పాఠశాలకు రెండు గదులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.కోమటిరెడ్డి నరసింహ రెడ్డి,కాలం నారాయణరెడ్డి,మేకల జైన్రెడ్డి,సుంకరి భిక్షం గౌడ్, గాథ వెంకట్ రెడ్డి,బసిరెడ్డి రవీందర్ రెడ్డి,కళావతి, సయ్యద్ యూసఫ్ పాషా,మేకల అన్నపురెడ్డి,పాల్గొన్నారు..




# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

- చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్
- బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**చౌటుప్పల్, ఆగస్టు 23, (క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ పార్క్ ప్రక్కన ఉన్న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పూర్వపు చీఫ్ ప్రకాష్ మణిదాదీ 18వ పుణ్యతిథి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణదాతలు అవుతారని అన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జ్




స్వర్ణలత, ప్రతిభ కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం, వాలంటరీస్ ముత్యాలు, లక్ష్మీ, మురళి, సుధాకర్, శ్రీనివాస్దపాల్గొన్నారు.

# సీపీఎస్ విధానం రద్దు చేయాలి

- పిఆర్టియూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఈ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని నాగర్ కర్నూల్ జిల్లా పిఆర్టియూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి అన్నారు. పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయ అడ్మినిస్ట్రేట్ అధికారి చంద్రశేఖర్ కు శనివారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. అనంతరం సాయిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీపీఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సీపీఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు..జీవో నెంబర్ 28 ని వెంటనే రద్దు చేయాలని నూతన రాష్ట్ర ఏర్పాటు తర్వాత మనకు ఉన్న అవకాశాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకపోవడంతో సిపిఎస్ రద్దు అవకాశాన్ని కోల్పోవడం జరిగింది కావున తక్షణమే రాష్ట్ర



ప్రభుత్వము జీవో 28 ని రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓ పి ఎస్ అమలు చేయాలని శనివారం జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరము జిల్లాలోని మండల కేంద్రాలలో తహసీల్దార్లకు అదేవిధంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ అధికారికి సిపిఎస్ రద్దు చేయాలని వినతి పత్రాలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు జిల్లా పిఆర్టియూ తెలంగాణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్ళికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన మహేశ్వరి పెళ్లికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేశారు. తల్లితండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ మహేశ్వరి వివాహం సందర్భంగా అమ్మాయి కుటుంబ పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తనవంతు సహకారం అందజేశారు. ఈ సందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్, శేఖర్, శ్రీను, ఝాన్సీ, గంగా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి ఆశీర్వాదం పొందిన నల్లెడ తిరుమల రెడ్డి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల యువజన కాంగ్రెస్ నాయకులు నల్లెడ తిరుమల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.మంత్రి వెంకట్ రెడ్డి తో పాటు ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్లా అయిలయ్యని కలిసి దీవెనలు తీసుకున్నారు.ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, చిత్తలూరి కార్తీక్ గౌడ్ , బానోత్ గణేష్ నాయక్ , మహేష్ యాదవ్ పాల్గొన్నారు.



# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరనిలోటు

- సీపీఐ మునుగోడు మండల.సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు
- గుజరామచంద్రం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా వర్గ సభ్యులు గురుజ రామచంద్రంఅన్నారు..సీపీఐ మునుగోడుసమితి ఆధ్వర్యంలో మునుగోడు అంబేద్కర్ సెంటర్లో సురవరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజరామచంద్రం మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారనీ గుర్తుకు తెచ్చారు..ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన



నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను.ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, గోస్కొండ లింగయ్య ,ఏం పందు దయాకర్ వన%శీ% వెంకన్న,బెల్లం శివయ్య, కట్కూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ అత్యాకాండను ఆపాలి

వరంగల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

- బట్టు రామచంద్రయ్య పిలుపు

**భువనగిరి, ఆగష్టు 23(క్రైమ్ మిర్రర్):** ఆదివాసీలపై ఆపరేషన్ కగారు హత్యకాండను ఆపివేయాలని, కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ రేపు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రపంచంలో, దేశంలో ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆవేదన వెలిబుచ్చారు. తర తరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం ధ్వంసం చేయబడుతుందని అన్నారు. సామ్రాజ్యవాదం ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని ఆదివాసులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆదివాసుల జీవించే హక్కు నిరంతరాయంగా వేటాడబడుతున్నదని, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కు కూడా ఆపరేషన్ కగార్ పేరుతో పూర్తిగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అడవి సంపదను దోచి పెట్టడానికి ఈ ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రామచంద్రయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ్మా, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, అశోక్, నాగమణి, మైసయ్య, వెంకటేశ్, ఎల్లయ్య , యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో మారు మ్రోగిన అటవీ ప్రాంతం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్): :** పచ్చటి అడవి అందాల మధ్యన కొండపైన వెలసిన లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నర్సింహస్వామి నామస్మరణతో ఆ ప్రాంతం మారు మ్రోగింది. మండల పరిధిలోని సంతాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పచ్చడి అడవి మధ్యన కొండ పైన శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ప్రాంతం లో ప్రతి ఏటా శ్రావణ మాసం చివరి శనివారం రోజున భక్తులు కొండపైన ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతాలను చేస్తారు. అదే క్రమంలో శనివారం స్వామివారి క్షేత్రంలో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధికంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ స్వామి వ్రతాలను చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### మానవ జీవితంలో భక్తి భావం అవసరం..

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


సమాజంలో ప్రతి ఒక్కరికి భక్తి భావం ఎంతో అవసరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పానకాల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో సత్యనారాయణ స్వామి వ్రతాల కార్యక్రమంలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రజలందరిని చల్లంగా చూడాలని ఆకాంక్షించారు. గ్రామస్తులు స్వామి వారి సన్నిధి వరకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన తొందర్లోనే విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులకు హెూటల్ అంజయ్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గూడ వీరేశం, పట్లూరి జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, పల్లె ఆనంద్,జంగయ్య, సురేష్ ,రాముల,కరుణాకర్ రెడ్డి,బీజేపీ నాయకులు పసుల నరసింహ యాదవ్, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, సొప్పరి నరసింహ,సొప్పరి నరేందర్ గ్రామస్తులు మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఎంపిటిసి రాజు, అంజయ్య గౌడ్, శివానంద్, శ్రీరాములు,విజయ్, శ్రీను,అంజయ్య,గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.





### ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్షకు బీసీ శ్రేణులు తరలిరండి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టే సత్యాగ్రహ దీక్షకు బీసీలు భారీగా తరలి రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీ లకే కేటాయించాలని చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈనెల 25 తారీకున హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర సత్యాగారగ్రాహ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.



## జేఎన్టీయుహెచ్ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా సన్నీ ఇమన్యుయేల్ నియామకం

**అభినందించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జేఎన్టీయుహెచ్ కు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యుఐ యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా నూతనంగా నియమితులైన సన్నీ ఇమన్యుయేల్ టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను మూసాపేట్ లోని హేమ దుర్గా భవాని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సన్నీ వారి బృందాన్ని బండి రమేష్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జేఎన్టీయుహెచ్ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ బాలానగర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, శ్రీకాంత్, రాంచరణ్, ఉదయ్ తివారి, శశి ప్రీతం, సలీం, భార్గవ్, అభిషేక్, సృజన్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బస్తీలలో మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తం

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బస్తీలలో మౌలిక సదుపాయాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని, ఏ సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని కరెంటు, డ్రైనేజ్ ,రోడ్లు ,మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లోకి వెళ్లి పాదయాత్రల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని, గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో ఆనందంగా హాయిగా జీవించేవారని నేడు ఆ పరిస్థితి కానరావడం లేదని, అందరూ కూడా బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కనీసం శాంతి భద్రతలు కూడా పట్టించుకునే స్థితికి నోచుకోవడం లేదని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## దిల్ ఖుష్ నగర్ బస్తీకి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో దగ్గర ధర్నా

**సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ ప్రజలకు రాకపోకలు సాగించేందుకు ఎలాంటి సౌకర్యం లేదని బస్తీ వాసులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో ముందు భారతీ కమ్యూనిస్టు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దిల్ ఖుష్ నగర్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు సీసీ రోడ్ల పనుల నిర్మాణం నెపంతో ఆర్టీసీ బస్సు సౌకర్యాలను నిలిపివేశారని, బస్తీలో ప్రస్తుతం సీసీ రోడ్డు పూర్తి చేసి సంవత్సర కాలం గడుస్తున్నా బస్తీకి మాత్రం ఆర్టీసీ బస్సు పునరుద్ధరించడంలో జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ వైఫల్యం ఉందన్నారు. ఈ మేరకు బస్తీ ప్రజల సౌకర్యం కోసం జీడిమెట్ల బస్ డిపో మేనేజర్ బస్తీ వాసుల ప్రజలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దిల్ ఖుష్ నగర్ ప్రజానీకాన్ని మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ హెచ్చరించారు. గతంలో కూడా పోరాటం చేసి బస్సు సౌకర్యం కల్పించుకున్నామని, మరో పోరాటం చేసిన దిల్ ఖుష్ నగర్ కు బస్సు సౌకర్యం కల్పించే వరకు సీపీఎం పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ సభ్యురాలు ఎ. విజయ, మాధవీ లత, నూర్జాన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యా వెంకట్ ను పరామర్శించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్):** సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్పల్లి రాందేవ్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి హాస్పిటల్ కి వెళ్లి విద్యా వెంకట్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుతం జరుగుతున్న చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి, మెరుగైన వైద్యం అందించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోబ్, నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి, ఆనంద్, పాత్రికేయ మిత్రులు రాహుల్, హరి కుమార్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా శనివారం కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో డ్రైనేజీ నుండి నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తూ సమస్యగా ఉందని అన్నారు. వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. నివాసాలు పెరగడంతో గతంలో నిర్మించిన చిన్న డ్రైనేజీ లైన్ నిత్యం నిండిపోయి సమస్య ఏర్పడుతుంది కాబట్టి పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని అధికారులకు తెలియచేసారు. పెద్ద డ్రైనేజీ లైన్ నిర్మిస్తే వరద నీరు రోడ్లపైకి లేదా ఇండ్లలోకి చేరకుండా ఉంటూ, డ్రైనేజీ పొంగే సమస్యకు శాశ్వత పరిష్కారం అవ్వుతుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జిహెచ్ఎంసి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు, మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, మల్లేష్, ప్రభాకర్, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, మల్లేష్, మధులత, నస్రీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ కుంటలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి

### కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ వాల్మీకి నగర్ లో ఉన్న కొలను మహిళలు బతుకమ్మను వేసేందుకు వీలుగా అభివృద్ధి కొరకు శనివారం జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణ, స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో స్థానికుల వినతి మేరకు బతుకమ్మ కుంటను మహిళలు బతుకమ్మలు వేయడానికి మూడు వైపులా మెట్లని ఏర్పాటు చేసి సుందరీకరించాలని స్థానికులు, మహిళలు కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను కోరారు. అందుకు వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడే ఉన్న జీహెచ్ఎంసీ ఏఈ రాధాకృష్ణను అంచనాలు తయారు చేయమని ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని స్థానికులు కోరడంతో అతి త్వరలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా బతుకమ్మ రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టి సమీపంలోని నాలా వద్ద మహిళలు, చిన్నారులపై భద్రతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నర్సింగ్ రావు ముదిరాజ్, వరహస్వామి, డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, రాము ముదిరాజ్, రాజ్ కుమార్, చందు, మల్లికార్జున్, నాగరాజ్, ప్రవీణ్, శ్రవణ్ పాల్గొన్నారు.

## శశికాంత్ కుటుంబానికి అండగా ఉంటా: చెవిటి వెంకన్న యాదవ్

### శశికాంత్ పార్థివ దేహానికి నివాళులర్పించిన వెంకన్న యాదవ్



**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తడకమళ్ళ శశికాంత్ (36) శనివారం గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శశికాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన, పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రేతినేని శ్రీనివాసరావు తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీతో ముఖ్యంగా నాతో ఉన్న అనుబంధాన్ని గురించి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. గ్రామస్థులకు అత్యంత సన్నిహితంగా ఉండే శశికాంత్ ను కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ తెలిపారు. భవిష్యత్తులో శశికాంత్ కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందించనున్నట్లుగా చెప్పారు. డప్పు కళాకారుల ఆటపాటలు, బంధుమిత్రుల అశ్రునయాల మధ్య శశికాంత్ అంతిమయాత్ర కొనసాగింది. వెంకన్న యాదవ్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్సింగ్, పోలేపాక రామచంద్రు, కొండగడుపుల శ్రీకాంత్, నాగయ్య, వల్లపు మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 23 (క్రైమ్ మిర్రర్) :** అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను చేపట్టాలని, ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం



కలిపిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ దారుల మహాగర్జన సదస్సును విజయవంతం చేయాలి

**అనంతగిరి ఆగస్టు 23 ( క్రైమ్ మిర్రర్ ):** ఈనెల 31న కోదాడలో నిర్వహించే వికలాంగుల,వితంతువులు,వృద్దులు చేయూత పెన్షన్ దారులకు మహా గర్జన సన్నాక సదస్సు పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి పిలుపునిచ్చారు.శనివారం మండల పరిధిలోని రంగయ్య గూడెం గ్రామంలో పింఛన్దారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వ నుండి జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి సన్నాహక సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావి స్నేహలత చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు 6000 వృద్దులకు వితంతువులకు నేత గీత బీడీ కార్మికులకు 4000 చేయూత పెన్షన్లు అందిస్తానని ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ పరేట్ గ్రౌండ్లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేసేందుకుగాను కోదాడ లో నిర్వహిస్తున్న మహాగర్జన సన్నాహక సదస్సు లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంజీ చాంద్ కోసం తదితరులు పాల్గొన్నారు.




## యువత స్వయంకృషితో నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలి:

**కోదాడ, ఆగస్టు 23 ( క్రైమ్ మిర్రర్ ):** యువతీ యువకులు స్వయంకృషితో తమ కాళ్ళపై తాము నిలబడి నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించాలని టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన సిహెచ్ ఉపేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అనంతగిరి రోడ్డు వివి రెడ్డి కాలేజీ ఎదురుగా మన కోదాడ సెలబ్రేషన్ నూతన థియేటర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతీ యువకులకు జీవన ఉపాధి కల్పించాలని తెలిపారు. అనంతరం థియేటర్లో ప్రదర్శించిన కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కాంగ్రెస్ యువజన నాయకులు దేగ శ్రీధర్ , చల్లా కొండల్ రెడ్డి,ఎస్ కె ముస్తఫా , ధావన్,విశ్రాంత ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, బంకా స్రవంతి, సిహెచ్ జానకి, తిరపయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పంపిణీ చేసిన బావండ్ల మంజుల మధు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రతి ఒక్కరం మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుదామని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు పిలుపునిచ్చారు. వినాయక చవితి పండుగ సందర్భంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు కాలనీలో మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని ప్రజలు మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో అందరు కలిసికట్టుగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు రమేష్,14వ వార్డు కాలనీవాసులు భగవంతచారి, విష్ణువర్ధన్ చారి, జీవబ్రహ్మం, లక్ష్మమ్మ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# మానవాళి మనుగడకు చెట్లే మూలాధారం

**మొక్కలను సంరక్షించడం మనందరి కర్తవ్యం**

**-కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయని వాటిని సంరక్షించడం మన అందరి కర్తవ్యం అని కల్వకుర్తి మాజీ కౌన్సిలర్ షేక్ ఎజాస్ అన్నారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 17వ వార్డు కాలనీవాసులకు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్ లు పూల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలతోనే జీవకోటికి ప్రాణాయువు లభిస్తుందని అన్నారు. విధిగా ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆరీఫ్, వార్డు అధికారిని శోభా, ఆర్పీ అలివేలతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డీజే ఓనర్, ఆపరేటర్ల పై కేసు నమోదు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** అనుమతి లేకుండా డీజే ఆపరేట్ చేస్తున్న ఆపరేటర్లపై కేసు నమోదు చేసి డిజే వాహనాన్ని సీజ్ చేసిన సంఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తిరుమల హిల్స్ కాలనీలో శుక్రవారం సాయంత్రం ఎటువంటి అనుమతులు లేకుండా డిజే ఏర్పాటు చేసిన కారణంగా డిజే ఆపరేటర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసి డిజేతో పాటు డిజే కలిగిన వాహనాన్ని సీజ్ చేసినట్లు అయన తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎట్టి సమయంలోను డీజేలకు అనుమతి లేదని ఇన్స్పెక్టర్ తెలిపారు.




# ఫాగింగ్ పై స్పందించిన మరొక గ్రామ కార్యదర్శి

**ఈ సమయంలో గ్రామ ప్రజల భద్రత ఎంతో ముఖ్యం**

**కార్యదర్శికి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామ ప్రజలు**

**మిగతా వారు ఇంకా ఎన్ని రోజులకు స్పందిస్తారో.....? వేచి చూడాల్సిందే**

**మరో కథనంతో మీ ముందుకు "నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది"..**




క్రైమ్ మిర్రర్
ఫాగింగ్ పై స్పందించిన
ఒకే ఒక కార్యదర్శి
పల్లెల్లో కనిపించని ఫాగింగ్
క్రైమ్ మిర్రర్ కు స్పందన..
23 Aug 2025 / Page 6
epaper.crimemirror.com

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,(మాడుగులపల్లి):** క్రైమ్ మిర్రర్ కథనానికి మరొక గ్రామ కార్యదర్శి స్పందించాడు.. దీంతో గ్రామ ప్రజలు అతనికి, క్రైమ్ మిర్రర్ దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.. గురువారం క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో "పల్లెల్లో కనిపించని ఫాగింగ్" "కనిపించని ప్రత్యేక అధికారులు" అనే కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే.. ఆ కథనానికి నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని ఆమనగల్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక్కడే స్పందించి శుక్రవారం ఫాగింగ్ చేపించడం జరిగింది. ఆ కథనాన్ని "ఫాగింగ్ పై స్పందించిన ఒకే ఒక కార్యదర్శి" అనే కథనాన్ని శనివారం ప్రచురించిన విషయం కూడా అందరికీ తెలిసినదే... అయితే అది చూసి మరో గ్రామ కార్యదర్శి స్పందించాడు.. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని ఇందుగుల గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శనివారం గ్రామంలో దోమల అభివృద్ధి నివారణకు ఫాగింగ్ చేయించారు.. గ్రామ ప్రజల ఆరోగ్యమే తన లక్ష్యంగా పెట్టుకొని ఫాగింగ్ చేయించడం పట్ల గ్రామ ప్రజలు ఆ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.... పేపర్లో ఎన్ని కథనాలు వచ్చినప్పటికీ ఫాగింగ్ యంత్రాలు స్టోర్ రూమ్ లకే పరిమితం అవుతాయి అనుకున్న తరుణంలో క్రైమ్ మిర్రర్ కథనంతో కాస్త ఆలస్యమైనా సరే ఎక్కడో ఒకచోట మార్పు మొదలైంది అని క్రైమ్ మీరు తెలుగు దినపత్రిక పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు గ్రామ ప్రజలు...గ్రామాలలో ప్రజల ఆరోగ్యంపై, గ్రామ అభివృద్ధిపై అధికారులు పట్టించుకోని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఇలాంటి మేలుకొలిపే మరెన్నో కథనాలను ప్రచురించాలని కోరుతున్నారు. నిఘా వ్యవస్థ నిద్రిస్తే, క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని గ్రామస్తులు కొనియాడారు.. మిగతా గ్రామాలలో ఎవరికి కూడా చలనం రాలేదు ఆయా గ్రామాల కార్యదర్శులను చూసి నేర్చుకోండి అని విమర్శలు చేస్తున్నారు.. ఇప్పటికైనా మిగతా గ్రామ పంచాయతీల కార్యదర్శి, ప్రత్యేక అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సింది... గ్రామాలలోనీ సమస్యలపై క్రైమ్ మిర్రర్ మరొక కథనంతో మీ ముందుకు...

# పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపోందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.



# వ్యాధిగ్రస్తులకు ఉచిత సేవా అందించిన యువజన నాయకులు

**మందమర్రి టౌన్ ఆగస్టు 23 క్రైమ్ మిర్రర్:** మందమర్రి యు పి హెచ్ సి ఆధ్వర్యంలో దీపక్ నగర్ ఏరియా పద్మశాలి భవన్ లో టిబి క్యాంప్ నిర్వహించగా హాస్పటల్ సూపర్డెంట్ పిలుపుమేరకు సేవ నిర్వహించేదుకు కాంగ్రెస్ యువజన నాయకులు హాజరైనారని రాయబారపు కిరణ్ పేర్కొన్నారు.వ్యాధిగ్రస్తులకు ఎక్రే తీపించడం కోసం జిజిహెచ్ గాని బెల్లంపల్లి గాని 102 వెహికల్ ద్వారా తీసుకువెళ్లి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. క్యాంపుపై ప్రజలకు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించాలని డాక్టర్ జాహ్నవి అలాగే ఇంచార్జ్ సురేఖ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జావిద్ ఖాన్, మహేష్, గణేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.





## కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిల రాజీ లేని కృషి.

**కోదాడ ఆగస్టు 23 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రాజీ లేని కృషి చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. శని వారం కోదాడ మునిసిపల్ పరిధి లోని లక్ష్మీ పురం కాలనీ 1వ వార్డులో ఎమ్మెల్యే పద్మావతి తన నిధుల నుండి మంజూరు చేసిన 3లక్షల రూ. లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.కోదాడ పట్టణం తో పాటు నియోజక వర్గం లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రైతులకు సాగు నీటి కోసం, గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీరు, విద్యుత్ , పాఠశాల లు , అంగన్వాడీ ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్నారు. నేడు జిల్లా లో కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్ర స్థానం లో ఉందన్నారు. పనుల జాతర తో నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కోదాడ పట్టణం లో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి దృష్టి కి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు.కోదాడ ప్రజలు అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. ఈకార్య క్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణా రావు, లైటింగ్ ప్రసాద్,మేకపోతుల సత్యనారాయణ, ముస్తఫా, నిజాం, కృష్ణ బాబు వీరబాబు, జానీ పగ్గిళ్ల వెంకన్న, రఫీ,లక్ష్మి బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం తదితరులు ఉన్నారు.

## పంచాయతీ అధికారి మీ సన్మానించిన ఉద్యోగ సంఘం జేఏసీ

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీయుత శ్రీలత అధికారిని గారిని సన్మానించడం జరిగినది. ప్రభుత్వం అమలు చేసే ఆరోగ్యం, పారిశుధ్యం, నీటి సరఫరా, టీకాలు వంటి వివిధ పథకాలను పర్యవేక్షించడంలో పంచాయతీ అధికారి పాత్ర కీలకంగా ఉంటుంది. ఈ సన్మాన కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ రాజవీరు గౌరవాధ్యక్షులు రవీందర్ కార్యదర్శులు వంగల రాజమౌళి, శ్రీనివాస్ మహాముత్తారం వేములపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ మరియు జిల్లా కారోబార్లు పాల్గొన్నారు.



# పల్లెకు పోదాం - పాఠశాలను చూద్దాం

**బిజెపి కొందుర్గు మండల శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం**

**మండలంలో విద్యావ్యవస్థ పటిష్టతకు బిజెపి కృషి**

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అధ్యయనం**



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** పల్లె బాట పట్టారు కొందుర్గు మండల బీజేపీ నాయకులు పల్లెకు పోదాం - పాఠశాలను చూద్దాం అనే వినూత్న కార్యక్రమం ఏర్పాటు చేసి మండల బీజేపీ నాయకులు కలిసి షాద్ నగర్ నియోజకవర్గం, కొందుర్గు మండలంలోని రామచంద్రాపూర్, పులుసుమామిడి, పర్వతాపూర్, శ్రీరంగాపూర్, చిన్నఎల్కిచర్ల గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల అధ్యయనానికి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా పర్యటించి వివరాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ, కొందుర్గు మండలంలో విద్యావ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేయడానికి, నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించడానికి కావలసిన మౌలిక వసతుల ఏర్పాటు కొరకు సమగ్ర నివేదికను తయారుచేసి స్థానిక శాసనసభ్యులు మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఈరోజు పరిశీలించిన పాఠశాలల్లో రామచంద్రాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల పూర్తిగా శిథిలమైనదని, ఉన్న మూడు తరగతి గదులలో ఒక్క గదిలో మాత్రమే 53 మంది విద్యార్థులతో, ఏడు తరగతులు నిర్వహించడాన్ని చూసి నివ్వెర పోయామని అన్నారు. ప్రస్తుతం ఆ తరగతి గది కూడా భారీ వర్షాల కారణంగా కురుస్తుండడంతో పాఠశాల ప్రక్కననే ఉన్న మహిళ సమాఖ్య భవనంలో తరగతులు నిర్వహిస్తుండాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన రెండు తరగతి గదులలో ఒకటి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని మరొకటి గ్రామపంచాయతీ కార్యాలయం కొరకు ఉపయోగిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించి ఆ తరగతి గదిని పాఠశాలకు అప్పగించాలని సూచించారు. పర్వతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీదారులకు సకాలంలో డబ్బులు జమ కావడం లేదని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. త్వరలోనే మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మంగన్న గారి బలవంత రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదవ్, మండల కార్యదర్శి మల్లేష్, గణేష్ రెడ్డి, రమేష్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నిర్మాణ భూమిపూజ

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు::** పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొందూరు మండలంలో అవకాశం లభించింది. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో గతంలో ఇక్కడ శంకుస్థాపన చేశారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా నిర్మాణం కోసం తొలి భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. వేద మంత్రాల సాక్షిగా పూజలు నిర్వహించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడత కింద రాష్ట్రంలో 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రభుత్వం ప్రారంభించగా, రెండో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ స్కూల్



మంజూరుతో పేద, మ ధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుంది., ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,స్థానిక మండల విద్యాశాఖ అధికారి గాయత్రి, విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, యువ నేతలు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైన ఉద్యమాలను నిర్మించాలి.

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం.**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 23** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల మహాసభను జూనియర్ కాలేజిలో నిర్వహించారు. టేకులపల్లి మండల నాయకులు ఎ లోకేష్.అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా జిల్లా కార్యదర్శి జె. గణేష్. పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుముడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని, ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక ఒత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించే దగ్గర లేదని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.

